



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 244 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 12 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,









## కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకున్న వాళ్లకు బిగ్ షాక్..

### కూల్చివేతలపై మరో బాంబు పేల్చిన సీఎం రేవంత్..

## ఆక్రమణలు హైడ్రా ద్వారా తొలగించి మూసీని

# ప్రక్షాళన చేస్తాం

**పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్**

**50 ఎకరాల్లో హైదరాబాద్ లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్**

తెలంగాణ **(అఖండ భూమి)**



తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి అక్రమ నిర్మాణ దారులపై మండిపడ్డారు. ఇటీవల హైడ్రా.. తెలంగాణలో హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా హైదరబాద్ లో బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాల్ని హైడ్రా కూల్చివేస్తుంది. దీంతో అక్రమ నిర్మాణ దారులకు వీకెంట్ వచ్చిందంటే.. కంటి మీద కునుకు కరువైందని చెప్పుకొవచ్చు. మరోవైపు సీఎం రేవంత్ హైడ్రా కాన్పెప్ట్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల హైడ్రా కు ప్రత్యేకంగా సీఐలు, ఎస్సైలను కేటాయిస్తు తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా.. సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. యువత ప్రాణత్యాగాలతో, ఆత్మబలిదానాలతో తెలంగాణ సాధించుకున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ప్రజల మద్దతుతో...తెలంగాణలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. మరోవైపు.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశామని కూడా గుర్తుచేశారు. ఇటీవల.. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుమన్నారు. నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. వ్యసనాలకు బానిసలైన కొంతమంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి ఘటనపై ఉక్కు పాదం మోపాలన్నారు. మీ అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోంది.

ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగమి అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ అన్నారు. సమాజంలో.. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులే అని పేర్కొన్నారు. 50 ఎకరాల్లో హైదరాబాద్ లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. 50 ఎకరాల్లో వరంగల్ లో... మరో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ లో పోలీస్ స్కూల్ ఏర్పాటు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం

## సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం పవన్ భేటీ.. రూ.కోటి చెక్కు అందజేత



హైదరాబాద్ **(అఖండ భూమి)**

రెండు తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. వరద బీభత్సం కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కొందరు కట్టుబట్టలతో రోడ్డుపడగా మరికొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన సినీ, రాజకీయ ప్రముఖులు ఎవరికి తోచిన విధంగా వారు సీఎం రిలీఫ్ ఫండ్ ( కు విరాళాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే వరద విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోన్న తెలంగాణకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఉదయం పవన్, సీఎం రేవంత్‌రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి చెక్కును అందజేశారు. అనంతరం వారిద్దరూ వరద సహాయక చర్యలపై కాసేపు చర్చించారు.

## సీఎం రేవంత్ మరో సంచలనం.. హైడ్రా NOC ఇస్తేనే భవన నిర్మాణాలు ..?..

తెలంగాణ**(అఖండ భూమి)**



: తెలంగాణలో ఎక్కడ చూసిన ప్రస్తుతం హైడ్రా హల్ చల్ చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా కాన్సెప్ట్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చెరువులు, బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలోని.. అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేతలు చేస్తుంది. ఈ క్రమంలో..తాజాగా, హైడ్రా బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలోని.. ఇప్పటికే కట్టిన నిర్మాణాలు కూల్చివేతలు చేయమని, ఇక మీదట కొత్తగా కట్టిన నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామంటూ కూడా హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. దీనిపై ఒకవైపు అపోసిషన్

## వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలందరిని

# అన్ని విధాల ఆదుకుంటాం

## జరిగిన నష్టానికి పరిహారం అందిస్తాము

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

కాకినాడ **(అఖండ భూమి)**



కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కిర్లంపూడి మండలం ముంపుకు గురైన రాజుపాలెం గ్రామం పర్యటించారు. ఈ పర్యటనలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జెసీబీ ద్వారా రాజుపాలెం

# గుర్రప్పశాలలో పౌష్టికాహార మాసోత్సవాలు

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
యర్రగొండపాలెం మండలంలోని గుర్రప్పశాల గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ పద్మజ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. జొన్నలు, సజ్జలు నానబెట్టి మొలకలు వచ్చిన తర్వాత తినాలన్నారు. ఎక్కువగా ఆకుకూరలు, క్యారెట్, బీట్రూట్ తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పాలు, గుడ్లు, ఖర్జూరాలు, చిక్కీలు తీసుకోవడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని తరిమి కొట్టవచ్చునని చెప్పారు. అలాగే రక్త హీనత ను కూడా అరికట్టవచ్చని తెలిపారు. గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన టీకాలు, ఐరన్ మాత్రమే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఎం సుధాకర్, సచివాలయం వెల్ఫేర్ ఆసిస్టెంట్ పాలంకయ్య, ఎంఎల్ హెచ్ పి రత్నకుమారి, ఏ ఎన్ఎం ఈదమ్మతో పాటు ఆశా కార్యకర్త, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.



# కృష్ణా దేవి పేట ఫారెస్ట్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

గొలుగొండ **(అఖండ భూమి)**
అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణాదేవి పేట అటవీ కార్యాలయం వద్ద జాతీయఅటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కేడీపేట రేంజ్ అధికారి సుంకర వెంకటరావు, కేడీపేట డి ఆర్ ఓ సత్యనారాయణ, గొలుగొండ సెక్షన్ అధికారి లక్షణ్, గార్డులు , వాచర్, బేస్ క్యాంఫ్ సిబ్బంది పాల్గొని నివాలర్పించారు. ఈ సందర్భంగా రేంజర్ సుంకర వెంకట రావు మాట్లాడుతూ ఎందరో అటవీ అధికారులు, సిబ్బంది విధి నిర్వాహణలో ప్రాణాలు త్యాగ చేశారన్నారు. వారందరిని స్మరించుకోవాలనే ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ, కృష్ణదేవిపేట అటవీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు




## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3లారీలు,జెసిబి స్వాధీనం,పలువురిపై కేసు నమోదు.

### ఆలమూరు ఎస్సై ఎం.అశోక్.

ఆలమూరు**(అఖండ భూమి)**
ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించు చున్నారనే సమాచారంపై, ఆలమూరు ఎస్సై ఎం అశోక్ వారి సిబ్బంది మరియు మధ్యవర్తుల సహకారంతో మండల కేంద్రం ఆలమూరు గ్రామ శివారున ఇసుకను అక్రమంగా నిల్వ చేసిన ప్రదేశం వద్ద తనిఖీలు నిర్వహించి, మూడు ఇసుక లారీలను, ఒక జెసిబిని మరియు మొత్తం సుమారు 33 యూనిట్ల ఇసుకను స్వాధీన పరచుకొని, సదరు ఇసుకను నిల్వ చేసిన వ్యక్తి మీద, జెసిబి డ్రైవర్ మీద, ముగ్గురు లారీ డ్రైవర్ ల మీద మరియు సదరు లారీల యజమానుల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.




# 31వ వార్డు మహమ్మద్ ఖాసిం బస్తి నీ సందర్శించిన కమిషనర్

బెల్లంపల్లి **(అఖండ భూమి)**
బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిది లోని 31 వ వార్డు,మొహమ్మద్ ఖాసిం బస్తిని బుదవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు,చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్,కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్ లతోకలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మెయిన్ డ్రెయిన్ లో పూడిక,చెత్త,చెదారం పారిశుద్ధ్య పనులను పరిశిలించారు.పారిశుధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఐ,మున్సిపల్ సిబ్బంది ఆదితరులు పాల్గొన్నారు...





# ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు ఆత్మీయ సమావేశం

## ఎంపీపీ బడుగు రమేష్, పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
మండల కేంద్రంలోని జడ్పీ అతిథి గృహంలో పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర్ రాజుతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు మండల అధ్యక్షులు (ఎంపీపీ) బడుగు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు పాడేరు నియోజకవర్గం శాసనసభ్యుగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఎన్నికై మొదటిసారిగా మండలానికి రావడంతో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు ఈ ఆత్మీయ సమావేశానికి మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ఎంపీపీ తో పాటు గతంలో వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లు , డైరెక్టర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా హాజరై ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు

# ప్రక్షాళన చేస్తాం

కావాల్సింది.. కాస్మెటిక్ పోలీసింగ్ కాదు.. కాంక్రీట్ పోలీసింగ్ అని రేవంత్ అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడమే కాదు.. రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోంది. కేవలం 28 రోజుల్లోనే 22 లక్షల 22 వేల 685 రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేసి రుణమాఫీ చేసాం. హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయి. దీని వల్ల.. పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయన్నారు. అందుకే చేరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడమంటూ రేవంత్ స్పష్టం చేశారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదలాలని ఆక్రమనదారులకు నేను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామని అన్నారు.

## సీఎం రేవంత్ మరో సంచలనం..

## హైడ్రా NOC ఇస్తేనే భవన నిర్మాణాలు ..?..

పార్టీలు గగ్గొలు పెడుతున్న కూడా.. హైడ్రా హల్ చల్ మాత్రం ఆగడంలేదు. ఇదిలా ఉండగా.. హైడ్రా కు ఇటీవల సీఎం రేవంత్.. ప్రత్యేకంగా పోలీసు అధికారుల్ని సైతం కేటాయించారు. 15 సీఐ స్థాయి అధికారులు, 8 మంది ఎస్ ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది. ఈ మేరకు డిప్యూటేషన్ ఆదేశాలు ఇస్తూ డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వీకెంట్ వచ్చిందంటే చాలు.. హైడ్రా దూకుడు నడుస్తోంది. అంతేకాకుండా.. అక్రమ నిర్మాణా దారుల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేసిన తర్వాత హైడ్రా పేరు ఒక్కసారిగా రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలను క్రియేట్ చేసింది. మరోవైపు అమాయకులు.. మాత్రం తాము అన్నిరకాల సర్టిఫికెట్లు చెక్ చేసుకున్న తర్వాత.. నిర్మాణాలు కొనుగోలు చేశామని కానీ.. ఇప్పుడు మాత్రం అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారని కూడా బాధితులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇక మీదట కొత్తగా ఇళ్లను కొనుగోలు చేసేవారు, చెరువులు, నాలాలకు సమీపంలో.. ఉన్నభవన నిర్మాణాలను కొనుగోలు నిర్మాణాలకు హైడ్రా ఎన్ఓసీ అనుమతి తప్పనిసరి చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల కొనుగోలు దారులకు సైతం..దీనిపైన భరోసా ఉంటుందని తెలుస్తోంది. హైడ్రా ఇచ్చిన ఎన్ఓసీనే బేస్ గా చేసుకుని.. మిగతా డిపార్ట్ మెంట్ లు.. ఇంటి నంబర్, నల్లా, విద్యుత్ కనెక్షన్లను సైతం ఇస్తారనే విషయంపైన కూడా అధికారులు చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా.. దీని వల్ల చెరువుల పరిరక్షణ లక్ష్యం సక్సెస్ అయ్యిందని వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్నాయి. ప్రస్తుతం మాత్రం రెండు తెలుగు స్టేట్స్ లలో కొత్తగా ఇళ్లు కొంటున్న వారు.. ఒకటికి పదిసార్లు.. చెరువుల పరిధిలో లేదా నాలా పరిధిలో ల్యాండ్ ఏమైనా.. ఉందా అని.. అనేక రకాలుగా స్థానికులను అడిగి మరీ తమ అనుమానాలను క్లియర్ చేసుకుంటున్నారంట.

# అన్ని విధాల ఆదుకుంటాం

నీట మునిగిన వరి పొలాలను, జనవాసాలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోనికి వెళ్లి ముంపు బాధిత ప్రజలను పరామర్శించారు. ఏలేరు జలాశయం నుంచి నీటి విడుదల కారణంగా గండిపడిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..సీఎం చంద్రబాబుకు చూపించి, పరిస్థితులను వివరించారు. అనంతరం రాజుపాలెం గ్రామ సచివాలయం దగ్గర ముంపు ప్రభావిత ప్రజలకు నిత్యాస సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు.

భారీ వర్షాల కారణంగా ఏలేశ్వరం జలాశయానికి ఒకేసారి 47 వేల క్యూసెక్కులు నీరు చేరడంతో 27 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. లేకపోతే జలసాయనకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీని ప్రభావంతో చాలా ప్రాంతాలు ముంపుకు గురైయ్యయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎక్కువగా జగ్గంపేట, కొద్దిగా పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గంలోని ప్రాంతాలకు నష్టం వాటిలిందన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, అధికార యంత్రాంగం సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో కొంతమేర నష్టం తగ్గించారన్నారు. కిర్లంపూడిలో పంట అంతా దెబ్బతిన్నారన్నారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వరద ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమక్ష నిర్వహించడం జరిగిందన్నారు. తను గత పదిరోజులుగా కృష్ణానది వరదల కారణంగా విజయవాడ వరద ప్రాంతాల పనులలో నిమగ్నమై ఉన్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఏలేరు ప్రాంతం ఆధునికరణకు ఇచ్చిన సాయాన్ని ఖర్చు చేయలేదన్నారు. మళ్లీ తను హామీ ఇస్తున్నామని రాబోయే రోజుల్లో ఏలేరు ఆధునికరణ చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వరదల కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రాణ నష్టం జరగకుండా చూశారన్నారు. ఇండ్లలోకి నీరు చేరడం, పంట పొలాలు 65ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. ఒకప్పుడు తిత్లీ తుఫానుకు ఎకరాకు 8వేలు చొప్పున హెక్టార్ కు 20 వేల చొప్పున ఇచ్చామన్నారు. దీనిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం 26 వేల నుంచి 16 వేలకు తగ్గించారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ ఖర్చులు బాగా పెరిగాయని, ఆదాయం మాత్రం తగ్గుతూ ఉందన్నారు. దీనికి గాను ప్రతి ఎకరాకు 10 వేలు, హెక్టార్ కు 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం రైతులుకి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వరదల కారణంగా చాలా మంది నిరాశ్రయులయ్యారని వారందరిని ఆదుకునేందుకు కట్టుబట్టలు, నిత్యవసరాలు నిమిత్తం ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గాని, రాజుపాలెం గ్రామంలో చాలామంది కట్టుబట్టలతో బయటకు వచ్చారని ప్రతి ఒక్క ఇంటికి బట్టలు కూడా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా చాలా ఇండ్లు దెబ్బతిన్నాయని ఇల్లు పూర్తిగా దెబ్బతింటే ఆ ఇండ్లన్నిటికి కొత్త ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అంతవరకు నష్టపరిహారం అందించి, ఆదుకుంటామన్నారు. ఎవరైనా తోపుడు బండ్లు పాడైతే ఆ బాధితుల కోసం 10వేల రూపాయలు ఖర్చు చేసి ఆధునికమైన కొత్త తోపుడు బండ్లు సరఫరా చేరడం జరుగుతుందన్నారు. పైసా ఖర్చు లేకుండా కొంత సొమ్ము అందించి కొత్త బండ్లు అందించే బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆటో రిక్షా, సైకిల్ రిక్షా ఎక్కడైనా దెబ్బతిన్నట్లయితే ఒక్కొక్కరికి 10వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి ఈ నెల 17 తేదీ లోపు అందరికీ న్యాయం చేసేలా జిల్లా కలెక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నానన్నారు. ముంపుకు గురైన పంటలను కాపాడుకునే విధంగా అవసరమైన యూరియా, పొటాషియం ఎరువులు సరఫరా చేయాలని చెప్పడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏలేరు కారణంగా వరదలు రాకుండా ఆధునీకరణ పనులు చేపడతం అన్నారు. అదేవిధంగా ఒక ఎకరా కూడా ఎండిపోకుండా ప్రణాళిక సిద్దం చేసి ఆ ప్రణాళిక అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం బా%ా

# గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి-కుమార్ నాయక్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్
**(అఖండ భూమి)**
షాద్ నగర్ పట్టణంలో ముండోని రాయి తండాలో గణేష్ మండపాల వద్ద పూజలు, అన్నదానం గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉంటాయని ముండోని రాయి తండా కుమార్ నాయక్ అన్నారు. ముండోనిరాయి తండా పట్టణంలో పలు వినాయక మండపాలలో పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముండోని రాయి తండా గ్రామ ప్రజలు కుమార్ నాయక్ పూజలు అన్నదాన కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు నాయక్, రూప్ల నాయక్ దేశ్యా నాయక్ శంకర్ నాయక్ చిన్న శంకర్ నాయక్ నేరు నాయక్ రమేష్ నాయక్ సూర్య నాయక్ రాజు నాయక్ అశోక్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీనేతకుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కడుబండి

## మృతుడు చిత్రపటం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

వేపాడ **(అఖండ భూమి)**
మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ద్వారపూడి గంగునాయుడు కుటుంబానికి చెందిన గొర్లె ఈశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం మృతుడి పెద్దఖర్మను పురస్కరించుకొని పాటూరు గ్రామానికి వెళ్ళి మృతుడు ఈశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొగ్గ సత్యవంతుడు , మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు, జేసిఎస్ మండల ఇంఛార్జి బోజంకి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు ఆకుల సత్యనారాయణ, జ్యోతిప్రకాష్, దివదారి శేఖర్, కర్రి శ్రీనివాసరావు, కర్రి సూర్యనారాయణ, కర్రి నాయుడు, పల్లి జనాలు, గల్లా శ్రీరాములనాయుడు, దుళ్ల మహేష్, చంటి తరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# రాజ్ మా విత్తనాలు పంపిణీ.

జి.మాడుగుల, **(అఖండ భూమి)**
రైతులకు రాజ్ మా చిక్కుళ్ళు విత్తనాలు స్థానిక సీఐ వెంకటరావు వెంకటరావు, ఎస్. ఐ . శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద లు వాసింగి గ్రామపంచాయతీ కేంద్రంలో గురువారం పంపిణీ చేశారు. రైతులకు ఎంతగానో ఆదాయాన్నిచ్చే రాజ్మా చిక్కుళ్ళు ఈ ఏడాది అధిక శాతంలో పండించాలని తద్వారా ఆర్థిక అభివృద్ధి పొందాలని వారు సూచించారు. ప్రతి పంచాయతీ కేంద్రంలో రైతులకు రాజ్మా చిక్కుళ్ళు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రెండున్నర టన్నుల చిక్కుల విత్తనాలను ఈ పంచాయతీలో పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.




# దబ్బిరాజుపేటలో పారిశుధ్యం పనులు ప్రారంభం


## పర్యవేక్షించిన గ్రామ సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ

వేపాడ **(అఖండ భూమి)**
మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ బుధవారం పారిశుధ్యం పనులు ప్రారంభించారు.గ్రామంలోని అన్ని వీధుల్లోనూ గల మురికి కాలువల్లో దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. అంతకు ముందు పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మి సారథ్యంలో గ్రామసభ నిర్వహించి ప్రస్తుత వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. అలాగే గురువారం నాడు కూడా గ్రామంలో పారిశుధ్యం పనులను కొనసాగిస్తామని సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ వెల్లడించారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగింది.

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
యర్రగొండపాలెం మర్కాపురం రోడ్ లో ప్రజా వైద్యశాల ముందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వారిచే ఫ్రీ ఐ క్యాంప్ సెంటర్ మార్కాపురం రోడ్డు ఎర్రగొండపాలెం లో స్వామి వివేకానంద బొమ్మ ఎదురుగా ఉన్న ఫ్రీ ఐ క్యాంప్ సెంటర్ నందు 11-09-2024 గురువారం రోజున ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి హాస్పటల్ బృందం మరియు డాక్టర్ పవనేశ్వర్ రెడ్డి గారు కంటి పరీక్షలు చేయడం జరిగినది ప్రతి గురువారం మార్కాపురం రోడ్ ఎర్రగొండపాలెం వివేకానంద బొమ్మ ఎదురుగా ఉన్న డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ ఫ్రీ ఐ క్యాంప్ సెంటర్ నందు ప్రతి గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది.



# త్రిపురాంతకం మండల కేంద్రంలో విజయవాడ వరద బాదితుల సహాయార్థం విరాళాలు



# రైతు సాధికార సంస్థ, సబల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి.- రైతు సాధికార సంస్థ ఆర్టీఓ హేమసుందర్

వేపాడ **(అఖండ భూమి)**
రైతు సాధికార సంస్థ సిబ్బంది సబల్ సిబ్బంది సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలను సాధించాలని రైతు సాధికార సంస్థ ఆర్టీఓ హేమ సుందర్ సూచించారు. మండలంలోని సోంపురం రైతు సేవా కేంద్రం వద్ద గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ వేపాడమండలాన్ని మోడల్ మండల్ గా ప్రకృతి వ్యవసాయంలో ముందు తీసుకెళ్లాలంటే అన్ని ప్రభుత్వ శాఖలను కలుపుకొని సమన్వయం తో పనిచేయాలన్నారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా స్థాయి అధికారులు అందిస్తారని ఆయన తెలియజేశారు. రైతుల వద్దకు ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లాలని దాని కావలసిన సాంకేతి పరిజ్ఞానం రైతులకి ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పూర్తిస్థాయి నమ్మకం కలిగించాలని, రైతు నమ్మినప్పుడే ప్రకృతి వ్యవసాయం బాగా ప్రాచుర్యం పొంది ప్రజల్లోకి చేరుతుందని రైతులందరూ ఆచరించడానికి ముందుకు వస్తారన్నారు. అదే విధంగా సబల్ ప్రాజెక్టు ద్వారా రైతులకు వివిధ రకాలు సేవలు అందించడం జరుగుతుందని ఈ సంవత్సరం సబల్ ప్రొజెక్ట్ ను మండలమంతా విస్తరిస్తున్నారని కనుక రైతు సాధికార సిబ్బంది, సబల్ సిబ్బంది సమన్వయం తో ప్రొజెక్ట్ ను రైతులకు చేరువు చేయాలన్నారు. సబల్ ప్రాజెక్టు ద్వారా రైతులకు మొక్కలు నాటడానికి గట్లపైన వివిధ రకాల పండ్ల మొక్కలు వేయడానికి అదేవిధంగా కాయగూరలు వేయడానికి ఏటీఎం మోడల్ వేయడానికి వారి వంతుగా సహాయ సహకారాలు అందిస్తారని దీనిని ప్రజలకు,రైతులకు చేరవేసే విధంగా సిబ్బంది చూడాలన్నారు. అలాగే అరిగిపాలెం గ్రామంలో సామూహికంగా 500 లీటర్ల జిల్లేడు ద్రావణం తయారు చేయడం, సోంపురం గ్రామంలో రైతులకు దశపర్ణి కషాయం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంఎల్ టి వసంత, సబల్ పీసీ శ్రావణి , సియస్ఏ వెంకటరావు, రైతు సాధికార సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# ఖాతాదారుల సేవలో తరిస్తున్న డీసీసీబి

## తక్కువ వడ్డీపై గ్రాము బంగారానికి గరిష్ఠంగా 5వేల ఋణం

## ఆర్డీలపై కూడా చెల్లిస్తున్న అధిక వడ్డీ

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వేపాడశాఖ మేనేజర్ రవికిరణ్



వేపాడ **(అఖండ భూమి)**
మండల కేంద్రం వేపాడలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఖాతాదారుల సేవలో తరిస్తుందని చెప్పవచ్చు. బంగారంపై గ్రాముకు అత్యధికంగా ఐదువేల రూపాయల ఋణం ఇవ్వడమే కాకుండా వడ్డీ కూడా తక్కువ తీసుకుంటోంది. ఇతర బ్యాంకులు లక్ష రూపాయల రుణానికి వెయ్యి రూపాయల సర్వీస్ చార్జీతో పాటు తీసుకున్న లక్షతో పాటు సర్వీస్ చార్జీ వెయ్యి రూపాయలకు కూడా వడ్డీ వసూలు చేస్తుండగా డిసిసిబి బ్యాంకు కేవలం లక్షకు 550రూపాయలు మాత్రమే సర్వీస్ చార్జీ వసూలు చేయడం హర్షణీయం. అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఇచ్చే 3లక్షల లోపు రుణాలకు 7శాతం వడ్డీ, మూడు నుంచి ఐదు లక్షలు వరకూ 8శాతం వడ్డీ, 5లక్షల ఋణం దాటితే 9శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేస్తూ ఖాతాదారులకు విశేష సేవలు అందించడంలో డిసిసిబి బ్యాంకు ముందువరుసలో ఉందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా వేపాడ డిసిసిబి బ్యాంకు మేనేజర్ జీబి రవి కిరణ్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు విశేష సేవలు అందించడమే కాకుండా రికరింగ్ డిపాజిట్లపై కూడా ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే మహిళా రైతు గ్రూపులకు కూడా పారదర్శకంగా ఋణాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.

## ఐసిడిఎస్ సిడిపిఓ - పి శారద.





ఆలమూరు **(అఖండ భూమి)**
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కొత్తపేట ఐసిడిఎస్ సిడిపిఓ పి శారద వ్యాఖ్యానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్లలో గురువారం పోషణ్ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల్లో రక్తహీనత నివారణకు చిన్నారుల ఎదుగుదలకు గర్భిణులు,బాలింతల సంపూర్ణ పోషణ కొరకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని, వాటన్నిటిపై అవగాహన కల్పించడానికి ఏటా సెప్టెంబర్ లో పోషన్ మాసోత్సవం నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార ఆవశ్యకత తెలియజేయడంతో పాటు సామూహిక సీమంతాలు నిర్వహించడం, తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం తయారు చేసుకోవడం ఎలాగో వివరించడం, ఆకుకూరలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాల్లో ఉండే పౌష్టిక విలువల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ శారద అన్నారు. పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ స్టాళ్ల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం 15 మంది గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. మాకిరెడ్డి బాబి చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, జాస్తి వెంకటేశ్వరరావు, సలాది నాగేశ్వరరావు, గారపాటి త్రిమూర్తులు, నామాల వెంకటేష్, గారపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు జ్ఞాన భారతి విద్యార్థుల విరాళాల సేకరణ



ఇచ్ఛాపురం **(అఖండ భూమి)**
రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం జ్ఞాన భారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు స్వచ్ఛందంగా తమకు తోచిన మొత్తాన్ని వరద బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన బాక్సుల్లో వేశారు. పెద్ద మనసుతో ముందుకు వచ్చిన విద్యార్థులను పాఠశాల కార్యదర్శి, సీఈఓ జోహార్ ఖాన్ అభినందించారు. విద్యార్థుల నుంచి సేకరించిన మొత్తాన్ని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేస్తామని జోహార్ ఖాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సయ్యదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా, డి రాము తదితరులు పాల్గొన్నారు.

# బూధ రాళ్ల లో బొజ్జ గణపయ్య నిమజ్జనం

## మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు సుమ్మర్ల సూరిబాబు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



మండలంలో అతి మారుమూల ప్రాంతంలో ఉన్న బూధ రాళ్ల పంచాయతీ కేంద్రంలో బొజ్జ గణపయ్య నిమజ్జనం కార్యక్రమాన్ని కొయ్యూరు మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సుమ్మర్ల సూరిబాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు ఆధ్యాత్మి క శోభతో పలు భజన కార్యక్రమాలు పూజలు నిర్వహించారు అనంతరం బుధవారం గ్రామంలో ఉన్న యువత యువకులు చిన్న పెద్ద మహిళలు అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి రకరకాలైన వివిధ రంగులను పూసుకుని డీజే డాన్సులతో సాంస్కృతిక నృత్యాలతో గణనాథుడిని అత్యంత వైభవంగా ఊరేగించుకుంటూ కొండవాగుల్లో నిమజ్జనం చేశారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు

## ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయ కుమారి

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



పోషణ మాసోత్సవంలో భాగంగా కొయ్యూరు సెక్టార్ పరిధిలో మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో పోషణ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి విజయకుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ముగ్గురు గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలియజేశారు అనంతరం పోషణ విలువల గురించి గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజ్యమేలుతున్న రేషన్ మాఫియా

త్రిపురాంతకం **(అఖండ భూమి)**


మండలంలో రేషన్ మాఫియా నానాటికి విస్తరించి

గ్రామ గ్రామాన డీలర్ల నుండి కార్డుదారుల వరకు కిలో రేషన్ బియ్యం పది రూపాయల నుండి 12 రూపాయల వరకు కొనుగోలు చేసి రాత్రిపూటలు వారి సైన్యంతో టాటా ఏసీ ఆటోలలో నింపుకొని నిత్యం ఆటోల ద్వారా త్రిపురాంతకం ఎర్రగొండపాలెం పుల్లలచెరువు మండలాల నుండి మేడపి మీదుగా రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 3:00 వరకు గుట్టల ఉమ్మడివరం చెక్ పోస్ట్ కను సైగల్లో పొరుగు జిల్లాలైన పలనాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నాగిరెడ్డిపల్లె ఓ రేషన్ మిల్లుకు తరలిస్తున్న వైనం ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వచ్చినా ఈ అక్రమ రేషన్ దందాపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులు నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరించడంపై ప్రజలలో అధికారుల డొల్లతనం ప్రజలు గమనిస్తున్నారు

ఈ రేషన్ బియ్యం అక్రమ దందాపై విజిలెన్స్ అధికారులు ఉక్కు పాదం మోపి అక్రమ వ్యాపారులను నియంత్రించినట్లయితే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు

# 23, 24 వార్డులో ఘనంగా వినాయక ఉత్సవ వేడుకలు

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**



స్థానికంగా గల ధనిమిరెడ్డి వీధిలో వినాయక ఉత్సవ వేడుకలను అతి వైభవంగా జరుపుతున్నామంటూ నిర్వాహక ఆధ్వర్యంవారు తెలియపరచడం జరిగింది. అయితే ఇక్కడి వినాయక ఉత్సవ వేడుకలు స్థానిక తెదేపా నాయకులు ధనివిరెడ్డి మధు ఆధ్వర్యంలో జరుగుతున్నాయంటూ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో ప్రసాద సంతర్పణలతో కార్యక్రమాన్ని జరపడం నిర్వహిస్తున్నామంటూ తెలిపారు. అలాగే నిమజ్జనం రోజున వివిధ రకాలైన ప్రోగ్రాములు ఊరేగింపుగా ఉంటుందన్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ధనిమిరెడ్డి మధు, పలువురు నాయకులు, కమిటీ యువకులు, నేరెళ్ల సాయి సుగుణ రాజేష్ పాల్గొన్నారు అని తెలియపరచారు.

# డ్రైనేజీ కాలువలకు దారి ఇవ్వండి..

## సక్రమంగా లేని కాలువలతో ప్రజల ఇబ్బందులు

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం **(అఖండ భూమి)**



ఇక్కడి స్థానికంగా గల నర్సీపట్నం గోపన్న వీధిలో డ్రైనేజీ కాలువ సమస్యలతో బాధపడుతూ రోగాలు పాలు అవుతున్నామన్నట్లు గోపన్న వీధి ప్రజలు తెలియపరుస్తున్నారు. ఇక్కడి సమస్యలుగా కనిపిస్తున్న ఇందుకు కారణం ఇక్కడ ఉన్న కొందరు కొందరు ఇళ్ల యజమానులు తమ తమ ఇళ్ళ అందాల కోసం ఆర్భాటాల కోసం ఉన్న డ్రైనేజీ కాలువలను అసలు కాలువలు అనేవి లేకుండా చేసేలా కప్పి వేయడమే కారణం అని అంటున్నారు. కారు పార్కింగ్ లకోసమని ఉన్న కాలువలను ట్రాక్టర్ తో మట్టి తెప్పించుకునేలా మరి కాలువలను మూసివేసి వాటిపైన కారు పార్కింగ్ లకోసమని గచ్చుల్లా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దీని కారణంగా వాళ్లు మాత్రం ఇళ్లల్లో బాగానే ఉంటున్నప్పటికీ మిగతా ఇళ్ల ప్రజలు మాత్రం కాలువల గుండా మురుగునీరు పారే వెళ్లే దారి లేక కాలువల నుంచి వచ్చే దుర్వాసన దోమలు బాధలతో ఇబ్బందులు పడుతూ గడుపుతున్నామని తెలియజేస్తున్నారు. దీనికంతటికీ కారణం అడిగే వారెవరు లేకపోవడం ఒక్కటే ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణమని అంటున్నారు. అయితే నర్సీపట్నం మున్సిపాలిటీగా మార్పు చెందినప్పటికీ మాలాంటి వారి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మాత్రం పరిష్కారం దిశగా కనిపించట్లేదని వీరంతా వాపోతున్నారు. కాబట్టి ఇందులో భాగంగానే ఎన్నిసార్లు వీధుల్లోకి వచ్చేటట్లు కనిపించే సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది వారికి తమ సమస్యల గోడు మొర పెట్టుకుంటున్న పట్టనట్లుగా వ్యవహరించడవే ఇందుకు కారణం అంటున్నారు. అయితే ఇక్కడి డ్రైనేజీ కాలువ సమస్యలు కారణంగా ప్రజలంతా అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందేమోనని ఆందోళన కూడా వ్యక్తం చేస్తున్నారు. అలాగే ముఖ్యంగా ఇళ్లలో పుట్టిన చిన్నపిల్లలులాంటి వారు ఉండటం వలన మరింత భయం చెందుతున్నట్లుగా చెబుతున్నారు. కావున ఇక్కడి డ్రైనేజీ సమస్యల పట్ల అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉందంటూ కోరుకుంటున్నామంటూ తెలియపరుస్తున్నారు. లేకుంటే ఇక్కడి ప్రజలమంతా అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రులు పాలు అవ్వక తప్పదని తెలియజేస్తున్నారు. కావున ఇకనైనా ఇక్కడి గోపన్న వీధి ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యల పట్ల పరిష్కారం చూపించే విధంగా కనిపించాలంటూ సర్వత్ర ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా ప్రజల ఎవరు ఎలాంటి అనారోగ్యాలు బారిన పడకుండా చూసుకోవలసిన అవసరం బాధ్యత ప్రభుత్వంకి అధికారులకి ఉందంటూ ఇక్కడ వారంతా పేర్కొంటూ తెలియపరుస్తున్నారు.

# బాపట్ల నియోజకవర్గంలో గాదె మార్క్

## దైవ కార్యాలకు దాన ధర్మాలు

బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**



బాపట్ల నియోజకవర్గంలో తనదైన శైలిలో గాదె (మార్క్) ముద్ర ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది పాలించిన మమకారం ప్రజల పై అభిమానం నమ్మిన వారికి ఆత్మబంధువుగా గాదె మధుసూదన్ రెడ్డి పదవుల కోసం పదవీ కాలంలోనే దానధర్మాలు చేసే నాయకులు గా కాకా పదవి లేకపోయిన ప్రభుత్వం రాకపోయినా ప్రజల గుండెల్లో గాదె అని చెప్పకనే చెబుతున్న పరిణామాలు గాదె కుటుంబం పై ఎప్పటికి తగ్గని ప్రజాభిమానం అని నిరూపించుకుంటున్న బాపట్ల ప్రజలు సాధారణంగా రాజకీయం అంటేనే అవసరం అవకాశం అనేవి మనం చూస్తూ వస్తున్నాం. పదవి కోసం కోట్లు వెచ్చించి పదవి పొందగానే వందలు కూడా దానం చేయని రాజకీయ నాయకులని మనం చూస్తూనే ఉన్నాం. కానీ బాపట్ల నియోజకవర్గంలో అబివృద్ధి అంటే ఇది అని చేసి చూపి ఒక పునాది వేసిన గాదె ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ఎందుకంటే అప్పట్లో ఎన్నో గ్రామాలకు లింక్ రోడ్డు లు సీసీ రోడ్డు లు మంచి నీటి వసతి పంట పొలాలకు నీటి వసతి స్కీమ్ ల రూపం లో అందించిన ఘనత గాదె కె సొంతం అనేది బహిరంగ రహస్యం. కాని అబివృద్ధి చేస్తే అది తరతరాల గుర్తుపెట్టుకుంటారు అనేది ఇప్పటి పరిణామాలు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదనరెడ్డి బాపట్ల నియోజకవర్గ స్థాయిలో ఎందరి కో సూపరిచితుడు గా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ తన పని చేసుకుంటున్నారు. అంటే పదవి లేనప్పుడు అందరూ లాగా బాపట్ల ప్రజలని మరువకుండా పేదలకు సహకారాన్ని అందిస్తూ గాదె మార్క్ వేసుకుంటున్నారు. నియోజకవర్గం స్థాయిలో ఎందరో వినాయక చవితి సందర్భంగా ఎన్నో వినాయక ప్రతిమలు పెట్టి ఊరూ వాడ ఘనంగా పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తన వంతు సాయంగా లక్షల రూపాయలు ప్రజలకు అందించరు. పదవి ఉన్న లేకున్నా ప్రజా నాయకుడు గాదె అంటూ ప్రజలు అభినందనలు తెలువుతున్నారు. అంటే కాకా రాబోవు రోజుల్లో బాపట్ల కు ఆయన నాయకుడుగా చిరస్థాయి గా నిలుస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# రెండు కిలోల లిక్విడ్ గంజాయి పట్టివేత- వ్యక్తి అరెస్టు

## ఎస్సై ఎం ఉపేంద్ర

గొలుగొండ /అనకాపల్లి **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో రామచంద్రపురం సెంటర్లో రెండు లీటర్ల లిక్విడ్ గంజాయితో ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కృష్ణ దేవి పేట సబ్ ఇన్స్పెక్టర్ ఎం ఉపేంద్ర తెలిపారు. వీటికి సంబంధించిన ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఏటిగైరంపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి గోవింద ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి తరలించేందుకు తెస్తున్నాడు అన్నారు దీంతో లింగంపేట పంచాయతీ రామచంద్రపురం జంక్షన్లో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి ఆటో దిగి బ్యాగ్ తో పరుగు తీశారు అన్నారు దీంతో అనుమానం వచ్చి ఆ వ్యక్తిని పట్టుకొని బ్యాగును తనిఖీ చేయగా అందులో లిక్విడ్ గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు దీంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్ఐ ఎం ఉపేంద్ర తెలియజేశారు

# డాక్టర్ ఫోటో పెట్టి నీళ్లు తోలడానికి లేదా?

## సొంత నిధులతో నీళ్ల ట్యాంకాలను తోలిస్తున్న పోతం రెడ్డి రమణరెడ్డి

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**




యర్రగొండపాలెం మండలం మురారి పల్లె పంచాయతీలో మాజీ రైతు సంఘం ఉపాధ్యక్షులు పోతిరెడ్డి రమణారెడ్డి మురారి పంచాయతీలోని ఎస్సీపాలెం,మాల పాలెం, బిసి బజారు, రెడ్డి గారి బజారులకు గత రెండు నెలల నుంచి రోజు పది ట్యాంకర్ల చొప్పున ఉచితంగా నీళ్లను తోలుతూ... ఆ గ్రామ ప్రజల నీటి అవసరాలను తీరుస్తున్నారు... అయితే ఆ టాంకర్ మీద మాజీ జిల్లా పరిషత్ మన్నె రవీంద్ర ఫోటో పెట్టి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే ఇది రుచించని ఓ నాయకుడి సలహా మేరకు బుధవారం ఆయను స్టేషన్కు పిలిపించి మాట్లాడి .. ఆ నాయకుడితో మాట్లాడాలని ఆయన ఫోటో పెట్టాలని సూచించారు. లేకపోతే నీటి సరఫరా ఆపుతామని హెచ్చరించినట్టు సమాచారం... ఆ షరత్ కు

రమణారెడ్డి సశేమీరా అన్నట్టు విశ్వసనీయ సమాచారం... ప్రజలకు మంచి చేసే విషయంలో కూడా ఆ నాయకుడు ఇలా ప్రవర్తించడం సరైన విధానం కాదని రమణారెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు.

# సీబీఎస్ఈ సౌత్ జోన్ పోటీలకు జ్ఞానభారతి విద్యార్థులు



ఇచ్ఛాపురం:**(అఖండ భూమి)**

స్థానిక జ్ఞానభారతి సి బి ఎస్ ఈ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు సి బి ఎస్ ఈ సౌత్ జోన్ -1 క్లస్టర్ 8 అథ్లెటిక్స్ పోటీలకు బుధవారం తరలి వెళ్లారు. తెలంగాణలోని నల్గొండలో ఏకశిలా అడ్వాన్స్ లెర్నింగ్ స్కూల్ ఆవరణలో ఈ పోటీలు సెప్టెంబర్ 14 నుండి 17 వరకు జరగనున్నాయి. పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు 800 మీటర్లు, 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల రిలే పరుగు పందాలలో,డిస్కస్ త్రో, షార్ట్ పుట్ ఇతర విభాగాలలో అండర్ 17 ఇయర్స్ విభాగంలో విద్యార్థులు పోటీ పడనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపి బంగారు పతకాలను గెలుచుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సయ్యదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా, డి రాము రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏదైనా సర్పంచ్ ,ఎంపీటీసీలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే!

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి - ఎంపీపీ "బడుగు రమేష్"

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

ప్రభుత్వశాఖల అధికారులుతో పాటు గ్రామ సచివాలయాల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీలకు వారు నిర్వర్తించే విధుల్లో జవాబుదారిగానే పనిచేయాలని మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు స్పష్టం చేశారు గురువారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమీక్షా సమావేశం ఎంపీపీ రమేష్ బాబు అధ్యక్షుతన నిర్వహించారు. సమావేశంలో వారం రోజులుగా కురిసిన భారీ తుఫాన్ వర్షాలకు నష్టపోయిన రోడ్లు, పంటలకు వాటిల్లిన నష్టాలతో పాటు ఇతర విద్యా, వైద్య, విద్యుత్, ఉఫాదిహామీ శాఖల పై స్థానిక ప్రజాప్రతినిధులు సమీక్షా చేశారు. ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలతో పాటు గ్రామాల్లో సీజనల్ గా ప్రబలే రోగాల పట్ల సరైన పర్యవేక్షణ లేదని పెరిగిన దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మలేరియా స్ప్రేయింగ్ చేపట్టాలని కొండగొకిరి సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, బుధరాళ్ల సూపర్ సర్పంచ్ సాగిన సంజీవ్ ప్రశ్నించగా వైద్య అధికారిణి మనోజ్ఞ అన్ని ప్రాంతాల్లో స్ప్రేయింగ్ చాలా వరకు జరిపించటం జరిగిందని నేటికీ స్ప్రేయింగ్ లేని గ్రామాల్లో సంభందిత అధికార్ల కు తెలిపి పూర్తి చేయిస్తామన్నారు.గరిమాండ, వంతమర్రి గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు.వ్యవసాయాదికారిణి బి. ఉమాదేవి మాట్లాడుతూ ఈనెల15 లోగా రైతులు తమ పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు వేసే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు సమావేశం లో డౌనూరు ఎంపీటీసీ విడిజన అప్పారావు మాట్లాడుతూ మండలం లో చాలా చోట్ల పండ్లతోటలకు నష్టం వాటిల్లాగా, వర్షాలకు నష్టపోయిన పంట్ల కు ఇన్సూరెన్స్ ఏనాడు ఇవ్వటంలేదని ప్రశ్నించగా ఏ ఓ సమాధానం చెబుతూ హార్టికల్చర్ పంటలకు బ్యాంక్ పీల్డ్ అధికార్లు తో ముందుగా ఇన్సూరెన్స్ నమోదు అయితేనే భీమా వర్తించి ఇన్సూరెన్స్ వస్తుందని లేని పక్షంలో రాధన్నారు. సీడీపి ఓ విజయకుమారి మాట్లాడుతూ గత నెల రోజులుగా మండల పరిధిలో ఉన్న 136 సెంటర్ల లో 100 ప్రత్యేక ప్రోగ్రాంలో భాగంగా గ్రామాల్లో వైద్య, విద్యా, ఇతర సమస్యలపై ప్రజలకు కల్పించిన అవగాహనా





కార్యక్రమం విజయవంతం అయ్యినట్టు తెలుపుతూ గర్భిణీ, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త పాటించాలని తెలియజేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధార్ నమోదు లేనందున ప్రత్యేక ఆధార్ సెంటర్ల తో నమోదు చేయించాలని ప్రజాప్రతినిధులను కోరారు. గ్రామాల్లో జరిపేకోట్ల రూపాయల ఉఫాది హామీ పనులు తూతూ మంత్రంగానే చేయడుతున్నారు తప్పా!స్థానిక ప్రజాప్రతినిధులెవ్వరికి (సర్పంచ్, ఎంపీటీసీ )తెలియజేయటం లేదని ఆ శాఖ అధికార్లు ను ప్రశ్నించారు. దింతో ఏపిఓ శ్రీనివాస్ సమాధానం గా చెబుతూ ఇకపై అలా జరకుండా చూస్తాం అన్నారు. విద్యుత్ శాఖ మండలం లో ఉందా!లేదా!అనేది అనుమానం గా ఉందని రెండేళ్లు గా అనేక సార్లు తమ గ్రామాల్లో తలెత్తిన విద్యుత్ అంతరాయం, ప్రమాదకర స్తంబాలు మార్చాలని కోరినా ఆ శాఖ అధికార్లు కనీసం పట్టించుకోలేదని ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సంభంధిత విద్యుత్ శాఖ అధికార్లదే భాద్యత అంటూ బకూలూరు సర్పంచ్ పొట్టిక శ్రీను ఆ శాఖ ఏ ఈ నాగేశ్వరరావు ని నిలదీయటం తో ఎంపీపీ రమేష్ బాబు కలుగజేసుకుని వారం రోజుల్లో ఆ సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ కు తెలపటం తప్పదని ఏ ఈ నాగేశ్వరావు కు తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్.







యానం**(అఖండ భూమి)**

దవలేశ్వరం వరద ఉధృతి రోజురోజుకీ పెరుగుతున్నందున వరద ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అధికారులతో బుధవారం పర్యటించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాజీవ్ బీచ్-టైడల్ లాక్ దగ్గరగల గేట్లు పూర్తిగా దింపి బాలయోగి నగర్-ఓల్డ్ రాజీవ్ నగర్-ఫరంపేట గ్రామాల్లో వరదనీరు రాకుండా మోటర్స్ ఏర్పాటు చేసుకోవాలని,ఇసుక బస్తాలు రెడీ చేసుకొని అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖరన్,అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## సుఖ సంతోషాలతో ప్రజలు ఉండాలాని చుట్టుబందలో పూజలు

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**




తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరుణుడు శాంతించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలంటూ చింతపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలో కినపర్తి పంచాయతీ చుట్టు బంద గ్రామంలో నెలకొల్పిన గణనాథుని ఆలయం వద్ద చిట్టిబాబు, సత్య సుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రజలందరికీ పంటలు, ప్రాణ, గృహ ,నష్టం కలగకూడదంటూ అలాగే ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉద్యోగస్తులు పారిశ్రామికవేత్తలు తుఫాను బాధితులను ఆదుకోవాలని ఆయన కోరారు అలాగే ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు

# పగలు-రాత్రి అనే తేడా లేకుండా ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ ఇసుక రవాణా మామూళ్ల -మత్తులో అధికారులా?.







యానం**(అఖండ భూమి)**

యానాం నియోజకవర్గ పరిధిలో కురసాంపేట హిందూ- స్మశాన వాటిక వద్ద మరియు యానం బీచ్ రోడ్ లో శివం-బాత్ వద్ద గోదావరి ద్వారా అక్రమంగా ఇసుకను నావలపై తీసుకువచ్చి ట్రాక్టర్లలో లోడు చేసుకొని పగలు-రాత్రి తేడా లేకుండా ప్రభుత్వ అధికారుల- రాజకీయనాయకుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక-మాఫియా యానం ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సరే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ ఇసుక-రవాణాపై మంగళవారం ప్రాంతీయ పరిపాలన అధికారి వారికి ఉదయం 11 గంటల సమయంలో జి.పి.ఎస్ ఫోటోలు తీసి రాతపూర్వకముగా ఫిర్యాదు చేస్తే కనీసం స్పందించకపోవడం హాస్యా-స్పదంగా ఉందని,అదే రోజు రాత్రి యానం బీచ్ రోడ్డు శివం బాత్ దగ్గర అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే అధికారులు స్పందించకపోవడం-వెనుక అధికారులు మామూళ్ల-మత్తులో తేలుతున్నారా? అని విమర్శలు లేకపోలేదని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. యానం నియోజవర్గంలో ప్రజా- సమస్యలపై ఫిర్యాదు చేస్తే ఏ-ఒక్క ప్రభుత్వ అధికారి కూడా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని యానంలో పాలనా వ్యవస్థ అనేది ఉన్నదా? లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నేషనల్-గ్రీన్- ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సైతం అటు- అధికారులు ఇటు- ఇసుక మాఫియా బేఖాతర్ చేస్తూ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని వెంటనే ఇసుక తవ్వకాలను నిలుపుదల చేసి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళారులను అరికట్టి పేదలకు సైతం ఇసుక అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంగళవారం ప్రాంతీయ పరిపాలన అధికారి వారికి సుంకరస్వామినా యుడు వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సుంకర కార్తీక్, మాగాపు సుబ్బారావు,సహ-చట్టం ఉద్యమకారుడు మండపాక సత్యనారాయణ తదితరులు మంగళవారం ప్రాంతీయ పరిపాలన అధికారికి పిర్యాదు అందజేశారు.

# రైతులకు చుక్కలు చూపిస్తున్న ఫెర్టిలైజర్ అమ్మకందారులు.

యస్ రాయవరం **(అఖండ భూమి)**





అనకాపల్లి జిల్లా, యస్ రాయవరం మండలంలో రైతులకు యూరియా కై వెళితే ఫెర్టిలైజర్ అమ్మకందారులు చుక్కలు చూపిస్తున్నారు. బుధవారం ఉదయం కోనవానిపాలెం గ్రామానికి చెందిన రైతు కోన అప్పలరాజు,నక్కపల్లి మండలం చినతీనార్ల గ్రామానికి చెందిన గుత్తుర్తి అప్పన్నలు అడ్డురోడ్డులోని గ్రోమోర్ కంపెనీ షాపు వద్దకు వెళ్ళారు. తమకున్న పొలం తోటలకు అప్పలరాజు నాలుగు బస్తాల యూరియా అడగగా, ఒక బస్తా పొటాష్ తీసుకున్న వారికే ఒక బస్తా యూరియా ఇస్తామని, పొటాష్ తీసుకోని వారికి యూరియా ఇవ్వమని ఖరాఖండిగా చెప్పినట్లు రైతు అప్పలరాజు అప్పన్నలు తెలిపారు. వరి రైతాంగానికి పొట్టదశలో వేసే పొటాష్ ఇప్పటి నుండి పట్టుకుని వెళ్ళి ఏం చేసుకోవాలో తెలియక రైతులు దిగాలు పడ్డారు. విషయంను స్థానిక విలేఖరులకు తెలుపగా మండల వ్యవసాయాధికారి సౌజన్యను ఫోన్ లో సంప్రదించారు.రైతాంగానికి ఏది కావాలో అది ఇవ్వాలి తప్ప పొటాష్ తీసుకోమనే షరతులు లేవన్నారు. ఈ విషయమై ఎంక్వయిరీ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**




పెద్ద గుమ్ములూరు పాఠశాలలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బొండా వెంకటరావు వారుచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు విద్యార్థులు అందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కొద్దిమంది విద్యార్థులు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు డాక్టర్ వెంకట్రావు నిర్ధారణ చేయడం జరిగింది. వారికి ప్రభుత్వం వారు ఉచిత కళ్లద్దాలు త్వరలో అందజేస్తారని డాక్టర్ తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆకుకూరలు కూరగాయలు తినడం ద్వారా కంటి సమస్యల బారిన పడకుండా క్షేమంగా ఉండవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాల కు గాదె మధుసూదన్.

## 10.000 నగదు అందజేత

పిట్టల వాని పాలెం **(అఖండ భూమి)**



బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పిట్టలవానిపాలెం మండల కేంద్రము లోని గణేష్ నగర్ లో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు 10,000 నగదును అందించగా గాదె యువసేన నాయకులు డేగల రవి రెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలకు అందజేశారు

# చరిత్ర-మహిమగల 600 సంవత్సరాల మీసాల వెంకన్న ఆలయం మూల విరాట్ తో సహా స్వార్థంతో-అహంకారంతో నేలమట్టం చేసిన తప్పు మల్లాడి దా?

## ఆలయం కూలుస్తున్నా సరే ప్రతిఘటించకుండా వినోదం చూసిన ప్రజలదా-భక్తులదా? మహిమ చరిత్ర గల యానాం మీసాల వెంకన్నబాబు ఆలయం చరిత్ర...



యానాం (అఖండ భూమి)

స్వాతంత్ర్యానికి పూర్వం బాల్యవివాహాలు చేయడంలో యానాం మీసాల వెంకన్న ఆలయం చాలా ప్రసిద్ధి చెందిందని,సంఘ సంస్కర్త శ్రీ రాజా రామమోహన్ రాయ్ అంకితభావంతో చేసిన కృషి కారణంగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం శారదా చట్టం(బాల్య వివాహాల నిరోధకం) అమలులోకి తెచ్చిందని భారతదేశంలో యానాం ప్రాంతం ఫ్రెంచి వారి ఆధీనంలో ఉన్నందున బాల్య వివాహాలు చేసేందుకు సమీపంలోని రాష్ట్ర ప్రజలు ఈ-ఆలయానికి వచ్చేవారని మద్రాస్- హైదరాబాద్ మరియు ఇతర సుదూర ప్రాంతాల ప్రజలు కూడా యానాంకు వచ్చేవారని బాల్య వివాహాలు ఈ- ఆలయంలో ప్రతీరోజూ సుమారు వందల్లో వివాహాలు జరిగేవని అందువల్ల యానాంను కళ్యాణపురం అని కూడా పిలిచేవారని చరిత్ర చెబుతోందని ఇది ఊహాగానము మాత్రమే...యానాంలోశ్రీవేంకటేశ్వర స్వామిని మీసాల వెంకన్న- చద్దికూడు వెంకన్న- వెంకన్నబాబు అని వివిధ పేర్లతో పిలుస్తారని ఆలయం యొక్క ప్రత్యేకత ఏమిటంటే స్వామి విగ్రహం అన్నవరంలోని సత్యనారాయణ స్వామివలె పెద్ద మీసాలు కలిగి ఉంటుందని ఈ- ఆలయాన్ని 15వ శతాబ్దంలో రాజమహేంద్రవరం
చాళుక్య రాజులు నిర్మించారని
ఆ-కాలంనాటి శిల్పాలు ఈఆలయంలో ఉండేవి శాస్త్రాలు చెబుతున్నాయని ఊహాగానాలు మాత్రమే. యానంలో కొంతమంది స్వార్థపరులు-స్వార్థ రాజకీయ నాయకుడు మల్లాడి కృష్ణారావు గుడిని నేలమట్టం చేసి కొత్తగా గుడి-కడితే తన-పేరును ఆ-ఆలయం ని నేనే కట్టించాను కనుక తన-పేరు ఆలయంపై చిరస్థాయిగా ఉంటాదనే ఆలోచనతో-స్వార్థంతో- దుర్హంకారంతో సుమారు 600 సంవత్సరాల చరిత్ర మహిమ కలిగిన ఆలయంని నేలమట్టడం చేయడం మరియు మూలవిరాట్ ను తీసివేయడం కూడా యానం గ్రామానికి- ప్రజలకు అప- శకునమేనని విమర్శలు లేకపోలేదని బహిరంగంగా చర్చించుకుంటున్న యానాం ప్రజలు. అయితే ఈ ఆలయంని నేలమట్టం చేస్తున్నప్పుడు యానం నియోజకవర్గం జనాభా సుమారు 60వేలు నుండి 80 వేలు ఆలయంని నేలమట్టం చేస్తున్నప్పుడు అక్కడ ఉన్నటువంటి భక్తులు సుమారు-15 మంది మాత్రమే గుడిని నేలమట్టం చేయకుండా అడ్డుకున్నారు తప్ప మిగతా జనాభా వేడుక చూశారని విమర్శలు లేకపోలేదు.ఒక స్వార్థ రాజకీయ నాయకుడు తన స్వార్థానికి ప్రజలు అందరికీ చెందిన ఆలయంని నేలమట్టం చేస్తున్నప్పుడు వేడుక చూసిన ప్రజలు ప్రశ్నించకపోవడం-అడ్డువడకపోవడం విడ్డూరమని విమర్శలు లేకపోలేదు..యానాం వెంకటేశ్వర దేవస్థానంకు చెందిన స్వామి వారి నగలు గత నాలుగు సంవత్సరాలుగా స్వామివారి ఉత్సవాలకు స్వామివారికి నగలు వెయ్యకుండా గీటు- నగలు వేసి ఉత్సవాలు జరిపించడం కూడా ప్రశ్నార్థకమే...
స్వామివారి నగలు ఏమయ్యాయని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఖండవల్లి రామకృష్ణ చెప్పే సమాధానం నగలు ఏమయ్యాయో నాకు తెలీదని బదిలిచ్చిన అధికారి దేవుడు-నగలు ఉన్నాయా లేదా అనే విషయమూ- ప్రశ్నార్థకమే ప్రజలకు-భక్తులకు ఆపద వస్తే దేవుడా నువ్వే దిక్కు అంటారు కానీ ఆ-దేవుడే గీటు- నగలతో దిక్కుమాలిన దేవుడిగా ఊరేగుతుంటే యానం నియోజకవర్గం లో ప్రజలు-భక్తులు- పెద్దలు-రాజకీయ నాయకులు ఏమైపోయారని విమర్శలు లేకపోలేదు..
సుమారు 600 సంవత్సరాల యానం మీసాల వెంకన్న ఆలయంని మూలవిరాట్ తో సహా కూలగొట్టిన ఘనత- మల్లాడిదే.... చెన్నై-హైకోర్టులో యానం మీసాల వెంకన్న ఆలయం సుమారు 100 సంవత్సరాలు ఆలయంగా చూపించి, ఆలయంని నేలమట్టం చేయడానికి ఉత్తర్వులు తెచ్చారని విమర్శలు వినిపిస్తున్నాయి.అలాగే తిరుమల-తిరుపతి దేవస్థానం నుండి యానం మీసాల వెంకన్న ఆలయానికి సుమారు 600 సంవత్సరాల ఆలయంగా చూపించి కోట్ల రూపాయలు యానం మీసాలవెంకన్న ఆలయం కట్టడానికి తెచ్చారని యానం నియోజవర్గంలో ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఏది ఏమైనా దేవుడితో ఆటలాడిన వారు ఎంతటీవారైనా శిక్ష-కర్మ అనుభవించక ఖాయమని వచ్చే ఎన్నికలలో కూడా మల్లాడికి యానం ప్రజలు తగిన బుద్ధి చెబుతారని యానం నియోజకవర్గ-పరిసర ప్రాంత ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

# బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీల కేటాయించాలి

## ఎస్సీలకు తీరని అన్యాయం- బహుజన్ సమాజ్ పార్టీ గుదే రాజారావు

బాపట్ల క్రైమ్ బ్యూరో (అఖండ భూమి)



బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీల కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేయడం జరిగిందని గుదే రాజారావు తెరలేపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో దళితులు ఓట్లు 65 వేలకు పైగానే ఉన్నాయి అని గుర్తు చేశారు
బాపట్ల నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ కమిటీ 1974 నుండి ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గం నికి సంబంధించిన ఏ ఒక్కరూ కమిటీ చైర్మన్గా పదవి బాధ్యతలు నిర్వహించలేదు అని అన్నారు గత ప్రభుత్వాలు ఎస్సీలకు తీరని అన్యాయం చేసింది కావున తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో అయినా ఎస్సీలకు న్యాయం చేస్తారని బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా ఎస్సీ లకు కేటాయించాలని కోరారు బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు1. కొమ్మినేని మోహన్ రావు,2. గూడూరు రాజేంద్రప్రసాద్,3.,ఊట్ల బుడ్డయ్య చౌదరి, 4.రావిపూడి నాగమల్లేశ్వరరావు. క్షత్రియ సామాజిక వర్గానికి చెందినవారు.1 పెనుమత్స అచ్యుత రామరాజు 2 గోకరాజు నరసరాజు.3 పెనుమత్స ఆంజనేయరాజు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు 1. కె కృష్ణారెడ్డి 2. దొంతినేని సీతారాం రెడ్డి. ముస్లిం మైనార్టీ చెందిన వారు మహమ్మద్ ఫజులుద్దీన్ బీసీ యాదవ సామాజిక చెందినవారు గవిని కృష్ణమూర్తి. ఇలా అన్ని సామాజిక వర్గానికి చెందిన వారు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా చేసి ఉండగా ఒక్క దళితులు మాత్రం ఈ పదవికి దూరంగా ఉన్నారుగత ప్రభుత్వంలో దళితులకు తీరని అన్యాయం జరిగినది బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి కూడా దళితులకు వ్యతిరేకంగా పని చేసి ఉన్నారు
ఇకనైనా తమరు నాయకత్వంలో ఎస్సీ సామాజిక వర్గానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ కేటాయించవలసిందిగా మరియు దళిత వ్యతిరేకిగా ఉండకుండా దళితులకు అండదండగా ఉంటారని భావిస్తున్నాము తెలియజేశారు

# వరద బాధితులకు లయన్స్ క్లబ్ రాజమండ్రి మహిళా సహాయం..

రాజమహేంద్రవరం (అఖండ భూమి)

విజయవాడలో సంభవించిన వరదలకు నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి అనే ఉద్దేశంతో316 బి లయన్స్ జిల్లాలోని లయన్స్ క్లబ్ రాజమండ్రి మహిళా సభ్యులందరూ కలిసి క్లబ్ అడ్వైజర్ మరియు పూర్వపు జిల్లా గవర్నర్ అయిన లయన్ మాటూరి మంగతాయారు గారి నేతృత్వంలో 1, 40,000 రూ విలువగల నిత్యావసర సరుకులను మంచినీటి బాటిల్స్ మరియు ఇతర ఆహార పదార్థములను కిట్లుగా తయారు చేసి 500 కిట్లు ఈ రోజున విజయవాడ వరద బాధితులకు స్వయముగా అందజేయుటకు విజయవాడ బయలుదేరి వెళ్లి అందజేసినారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈవీవీ ఈశ్వర్ కుమార్ , జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు జిల్లా ద్వితీయ ఉప గవర్నర్ లయన్ చిట్టినిడు శ్రీనివాస్, మరియు పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ మాటూరి మంగతాయారు., జిల్లా ముఖ్య నాయకులు , రీజియన్ ఫోర్ చైర్ పర్సన్ లయన్ ముదునూరు





వాణిశ్రీ ,జోన్ చైర్ పర్సన్ లయన్ కొయ్యనకుమారి లయన్స్ క్లబ్ మహిళ ప్రెసిడెంట్ లయన్ అల్లాడ కవిత, క్లబ్ సెక్రటరీ లయన్ గొందేసి మాధవి లత మరియు క్లబ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

# ఆరోగ్యకేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం.

యస్ రాయవరం (అఖండ భూమి)





ఆరోగ్యాన్ని పరిరక్షించే ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పెనుగొల్లు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వర్షపు నీరు నిలిచిపోయి, మురిగి పోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నట్లు చుట్టుప్రక్కల నివాసం ఉంటున్న గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రి లోతట్టు ప్రాంతంలో ఉండడం చుట్టూ ఇళ్ళనిర్మాణం జరగడంతో నీరు పోయే దారి లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పండింది. పెనుగొల్లు ఆరోగ్యకేంద్రం పరిధిలో ప్రతి గ్రామంలో డెంగ్యూపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది, తమ ఆసుపత్రిలో నీటి నిల్వలై కనీసం బ్లీచింగ్ చల్లకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి వలన దుర్గంధంతో పాటు దోమలు వద్ధి చెంది నరకం చూపిస్తున్నాయని వారు వాపోయారు. పంచాయితీ కార్యదర్శి, ఆరోగ్యకేంద్రం వైద్యులు, సర్పంచ్ ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసి దోమలు, దుర్గంధం బాధల నుండి విముక్తులను చేయాలని వారు కోరుకుంటున్నారు.

# జాకేరులో జోరుగా పారిశుధ్యం పనులు

## వెను వెంటనే ట్రాక్టర్ పై తరలిస్తున్న చెత్త చెదారం పర్యవేక్షిస్తున్న గ్రామ సర్పంచ్ బుద్ధ



వేపాడ (అఖండ భూమి)

మండలంలోని జాకేరు గ్రామంలో పారిశుధ్యం పనులు జోరుగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు, పంచాయతి కార్యదర్శి ప్రభుదాస్ ల పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించడమే కాకుండా వెను వెంటనే ట్రాక్టర్ పై డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అలాగే గురువారం నాడు కూడా పారిశుధ్యం పనులను కొనసాగించడంతో పాటు పనులు పూర్తి చేసిన వెంటనే గ్రామంలోని అన్ని వీధుల్లోని మురికి కాలువల్లో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరుగుతుందని సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు తెలిపారు.

# హెచ్.ఐ.వి. సుఖ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన...

ఎర్రగొండపాలెం(అఖండ భూమి)




మీకు తెలుసా అనే కార్యక్రమంలో భాగంగా,,, హెచ్ఐవి సుఖ వ్యాధులు వాటి రుగ్మతల వలన వచ్చే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఏరియా కోఆర్డినేటర్ పూర్ణకంటి తిరుమలయ్య తెలిపారు హెచ్ఐవి మీకు తెలుసా ? హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కే రమాదేవి ఎంఏ బి ఈడి గారు మాట్లాడుతూ హెచ్ఐవి అనేది భయంకరమైన వ్యాధి అని వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటి%శీ%చాలని , ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె అన్నారు ఈ అవగాహన సదస్సులో ఎర్రగొండపాలెం పట్టణ ప్రభుత్వ వైద్యశాల, ఐ.సి.టి.సి కౌన్సిలర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవి అనే వ్యాది బారినపడి అనేక ఇబ్బందులు పడుతున్నారి, ఈ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గము, అని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు పాటి%శీ%చుట వలన ఈ వ్యాధికి దూరం అవ్వచ్చు అని ఆయన అన్నారు, ఇది అంటు రోగం కాదని ఇది అందించుకునే రోగమని అని అన్నారు ఇది నాలుగు విధాలుగా ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తుందని ఆయన అన్నారు సురక్షిత%శీ% కాని సూదులు సిరంజీల ద్వారా సురక్షితం కాని రక్త మార్పిడి ద్వారా, సురక్షితం కానీ లైంగిక సంబంధాల వలన మరియు హెచ్ఐవి ఉన్న తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుందని ఈ సదస్సులో విద్యార్థులకు వరించడం జరిగింది ఈ కార్యక్రమంలోసంస్థ సిబ్బంది మాభూని నిరీక్షణ, ప్రీతి పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ,సిహెచ్ వెలుగొండయ్య, నెల్లూరి కార్తీక్ , లింక్ వర్కర్ కాజా తదితరులు పాల్గొన్నారు

# అటవీ రక్షణ అందరి బాధ్యత ...!

## అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలో

## అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

## పొదెం పిలుపు



భద్రాచలం,**(అఖండ భూమి)**
మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ, సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభ గురువారం హైదరాబాదులోని నెహ్రూ జూలాజికల్ పార్కులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ






సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అడవిని కాపాడుతూ చక్కని విధులు నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగుల సేవలను గుర్తు చేశారు. అమరులైన అటవీ ఉద్యోగులకు నివాళులర్పించారు. అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగా నిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కల పెంపకం వాటి ప్రయోజనాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఎం డోబ్రీయల్,పి.సి.సి.ఎఫ్ తెలంగాణా, డాక్టర్ మేరు, పి.సి.సి.ఎఫ్ విజిలన్స్ డాక్టర్ సువర్ణ,పి.సి.సి.ఎఫ్ అడ్మిన్ డాక్టర్ ప్రియాంక వర్గీస్,సి.సి.ఎఫ్ డాక్టర్ రామలింగం,సి.సి.ఎఫ్ ప్రొడక్షన్ ఎస్.జె ఆశ,సి.సి.ఎఫ్ ఎస్ రాంబాబు,డి. సి.ఎఫ్ మెండెం జయరాజు,రౌతు నరసింహారావు తదితర రిటైర్డ్ అటవీశాఖ ముఖ్య అధికారులు,ప్రస్తుత అధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట పోలీసు బంధోభస్తు

## ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సింధుశర్మ గురువారం తెలిపారు. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాట్లు. గణేశ్ శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తమై విధులను నిర్వర్తిస్తుందని. అత్యవసర సమయాలలో పోలీసుల సహాయార్థం 8712686133 నంబర్ను సంప్రదించాలని సూచించారు. వదంతులను నమ్మవద్దని. గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ కోరారు. కామారెడ్డి పట్టణ%శీ% లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాలను అయన రైల్వేస్టేషన్, ధర్మశాల, బాంబే క్లాత్ హౌస్ చౌరస్తా, బడా మసీద్, నిమర్జనం జరిగే ఎల్లారెడ్డి చెరువు ప్రాంతాలను కలెక్టర్ మరియు ఎస్పీ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభయాత్ర సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా సంభంధిత శాఖలు ముందస్తు చెర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జన అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్ల ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచామని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖల యొక్క అధికారులు సమన్వయము తో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# హిందూ యూత్ గణేష్ మండపంలో భారీ అన్నదానం..

**-సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించిన కొప్పల లౌక్య-అచ్యుత్ రెడ్డి దంపతులు**

**-27 సంవత్సరాల నుండి గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న చరిత్ర**

**-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ఆర్మూర్ మున్సిపల్ పరిధి లోని ఆరవ వార్డులో హిందూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కొప్పల లౌక్య అచ్యుత్ రెడ్డి దంపతులు మండపంలో వేద పండితుడు రాజు మంత్రోచ్చారణల మధ్య కాలనీవాసుల సమక్షంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించి. పెర్కిట్. కోటర్మూర్ కాలనీవాసులకు స్వామివారి అన్న ప్రసాదాలను అందజేశారు. హిందూ యూత్ క్లబ్ వారు గత 27 సంవత్సరాలుగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో. అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పెర్కిట్. కోటర్మూర్ గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి. హిందూ గణేష్ యూత్ క్లబ్ ప్రతినిధులు. గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు. పలు కుల సంఘాల సభ్యులు. కాలనీలోని గురడి రెడ్డి సంఘం మహిళలు. పురుషులు. ప్రజలు పాల్గొన్నారు.

# గుర్జల్ గ్రామంలో కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ గుర్జల్ గ్రామంలో కరెంట్ షాక్ తో అమర్లబండ రాజు బుధవారం ఉదయం తన వ్యవసాయ భూమిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫ్యూజ్ వైర్లు అమర్చుతుండగా కరెంట్ షాక్ కొట్టింది తుది అతడు అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూ ట్యూబ్ ఛానల్స్ విలేకరులను కించపరచడం సరికాదు

## డీ జే ఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు



బెల్లంపల్లి **(అఖండ భూమి)**
బెల్లంపల్లి లోని ఎస్సి కమ్యూనిటీ కార్యాలయంలో గురువారం రోజున విలేకరుల సమావేశం జరిగింది. దానిలో భాగంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రా జిల్లా నాయకులు మాట్లాడుతూ...రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు సంబంధించిన ప్రస్తావనలో యూట్యూబ్ ఆట్యూబ్ చిన్న ఛానెల్స్ వాళ్ళు అని కించ పరిచే విదంగా వ్యాఖ్యలు చేశారని ఒక సీఎం హోదాలో ఉండీ అలాంటి కించపరిచే మాటలు మాట్లాడడం చాలా బాధాకరం అన్నారు. ఒకప్పుడు రిపోర్టర్ స్థాయినుండి ఇప్పుడు సి ఎం స్టేజకీ చేరుకున్నారని మర్చిపోయి మాట్లాడడం బాధాకరమన్నారు. చాటిలైట్ ఛానల్స్ కు ఇచ్చే హోదా యూట్యూబ్ ఛానల్ కు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రిగా గెలవడానికి మా యూట్యూబ్ ఛానల్స్ పాత్ర కూడా ఉందని గుర్తుశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా యూట్యూబ్ ఛానల్స్ కి సహాయ సహకారాలు అందించాలని వారన్నారు. ఒక టీవీ చానల్స్ మాత్రమే కాకుండా మా యూ ట్యూబ్ ఛానెల్స్ కూడా మీ న్యూస్ కవర్ చేసి న్యూస్ రాసారన్నారు. చిన్నపిల్లలను మొదలుకొని యువత ముసలి ముడక అను తేడా లేకుండా అందరు కూడా యూట్యూబ్ కి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అలాంటి మా యూట్యూబ్ ఛానల్స్ ను కించపరిచే విదంగా అన్న మాటను ముఖ్యమంత్రి వాపస్ తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఇప్పుడున్న పెద్ద చానళ్ల కూడా యూట్యూబ్ ఛానల్ ల్లోనే అప్లోడ్ చేస్తున్నారని దానిని ముఖ్యమంత్రి గమనించాలన్నారు. అక్రిడేషన్ కు సంబంధం లేకుండా జర్నలిస్టులను చిన్న ఛానల్, పెద్ద ఛానల్ అనే తేడా లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి బెన్ఫిట్ వర్తించేలా చూడాలన్నారు. చిన్న ఛానెల్ పెద్ద ఛానెల్ అనే తేడా చూపకూడదని జర్నలిస్టులకు ఏవైతే స్థలాలు గాని ఇల్లు గాని కేటాయించారో మిగతా విలేకరులకు కూడా చిన్న ఛానల్ పెద్ద ఛానల్ తేడా లేకుండా అందరికీ కేటాయించాలని డీజేఎఫ్ డిమాండ్ చేసింది. లేని క్రమంలో డీ జే ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చెప్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎఫ్ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు...

# వందే భారత్ రైలు ను బెల్లంపల్లి,మంచిర్యాలలో ఆపాలి

**ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్.**

**సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్.**



బెల్లంపల్లి**(అఖండ భూమి)**
గురువారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో ఈనెల15వ తేదీన నాగపూర్ నుండి సికింద్రాబాద్ కు వందే భారత్ రైలుని దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభిస్తున్నారని దీనిని మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ లో ప్రారంభమై సేవాగ్రం,చంద్రాపూర్,బల్లార్షా, స్టేషన్లలో నిలుపుదలకు అవకాశం ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో రామగుండం, కాజీపేట లకు మాత్రమే నిలుపుదల ఇవ్వడం చాలా బాధాకరమని,బొగ్గు గనులకు నిలయం,కార్మిక క్షేత్రమైన మంచిర్యాల జిల్లాలోని మెయిన్ స్టేషన్లు ఐన బెల్లంపల్లి,మంచిర్యాల రైల్వే స్టేషన్ల నుండి వేలాదిమంది కార్మికులు కర్షకులు, విద్యార్థులు మహిళలు వ్యాపారులు,అన్ని వర్గాల ప్రజలు వివిధ అవసరాల రీత్యా మహానగరాలైన వరంగల్,సికింద్రాబాద్, హైదరాబాద్ లకు వెళ్తూ వస్తుంటారని,సరైన సమయాలలో రైళ్లు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని కొన్ని రైళ్లు వెళ్లేటప్పుడు మాత్రమే ఆపుతున్నారని, కొన్ని రైలు ఆపడం లేదని, కొన్ని రైళ్లకు నిలుపుదల లేదని ఉన్న రైళ్లకు భోగి లేక ప్రజలు అవస్థలు పడుతు నిలుచుని కొన్ని వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇక్కడి ఎమ్మెల్యే,ఎంపీలు చోద్యం చూస్తున్నారని వీరికి ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే వందే భారత్ రైలు తో పాటు ఇతర రైళ్ళను బెల్లంపల్లి మంచిర్యాలలో ఆపేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రయాణికుల సౌకర్యార్థం బోగీలు పెంచాలని,రైళ్లలో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎంసీపీఐయూ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఎంసీపీఐయూ పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, ఎల్తూరి సురేష్,పెరుక శ్రీనివాస్,ఆకాష్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం చేపట్టాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జోత్సవం చేపట్టాలని, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, అన్నారు. కామారెడ్డి పట్టణంలోని గణేష్ నిమజ్జన రూట్ మ్యాప్ పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ గణేష్ నిమర్జనం జరిగేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ అధికారులకు సూచించారు అలాగే టేక్రియాల్ చెరువును కూడా సందర్శించారు, సంబంధిత అధికారులతో వినాయక నిమజ్జనం ఏర్పాటులకు సమీక్ష చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం జరుపుకోవాలని ప్రజలను కోరారు ఎలాంటి వాదుంతులను నమ్మవద్దని పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు మీలాద్ ఉన్ నబి ,వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు, సమానత్వంగా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేందరించుకోవాలని ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించుకొని ప్రయత్నించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అధికారులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పోలీస్ శాఖ,అగ్నిమాపక, రెవెన్యూ శాఖ, ఆర్ అండ్ బి, మత్స శాఖ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూధ రాళ్ల లో బొజ్జ గణపయ్య నిమజ్జనం

## మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు సుమ్మర్ల సూరిబాబు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

మండలంలో అతి మారుమూల ప్రాంతంలో ఉన్న బూధ రాళ్ల పంచాయతీ కేంద్రంలో బొజ్జ గణపయ్య నిమజ్జనం కార్యక్రమాన్ని కొయ్యూరు మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సుమ్మర్ల సూరిబాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు ఆధ్యాత్మి క శోభతో పలు భజన కార్యక్రమాలు పూజలు నిర్వహించారు అనంతరం గురువారం గ్రామంలో ఉన్న యువత యువకులు చిన్న పెద్ద మహిళలు అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి రకరకాలైన వివిధ రంగులను పూసుకుని డీజే డాన్సులతో సాంస్కృతిక నృత్యాలతో గణనాథుడిని అత్యంత వైభవంగా ఊరేగించుకుంటూ కొండవాగుల్లో నిమజ్జనం చేశారు.



# గణేష్ నిమజ్జన శోభాయాత్రను పరిశీలించిన ఎస్పీ,కలెక్టర్.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి: జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ పరిశీలించారు. స్టేషన్ రోడ్డు, గంజి రోడ్, పెద్ద బజార్, నిజాంసాగర్ చౌరస్తా మీదిగా కొత్త బస్టాండ్, ఇందిరాగాంధీ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ తీగలు శోభయాత్ర కు ఆటంకం కలగకుండా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు వరకు శోభయాత్ర మార్గంను చూశారు. పెద్ద చెరువు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ మండపాల వారు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని తెలిపారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, ఎస్సైలు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

..

# నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పొద్దు

## రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామ్మోహన్ రావు.



సూర్యాపేట,**(అఖండ భూమి)**

నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పటాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం ముందు 23న లేబర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ నందు పెద్ద ఎత్తున జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సి ఐటి యూ ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్,రామ్మోహన్అన్నారు. సూర్యాపేట కేంద్రంలోనిస్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తీరు బాధాకరమైన విషయమని ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా ప్రభుత్వం బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలను అందించాలని వెల్ఫేర్ బోర్డులో ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలను పెంచాలని ప్రమాద బీమా 6 లక్షలను పది లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్షను ఐదు లక్షలకు పెంచాలని దహన సంస్కారాలకు పెళ్ళికానుక ప్రసూతి సహాయమును లక్ష రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 18న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా 23న జరిగే చలో హైదరాబాద్ కమిషనర్ ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ ధర్నాలను సూర్యపేట జిల్లా భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మన హక్కుల్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, అనంతల మల్లయ్య,యల్క సోమయ్య గౌడ్,గుంజ తిరుమలేశు, సోమపంగు రేణుక,జెడ్ సుజాత,వల్లపు శ్రీనివాస్,ఒగ్గు సైదులు, జడ్డు బాల శౌరెడ్డి, లింగయ్య, వేముల రాములు, దస్తగిరి,గంట ఎంకన్న, నాగరాజు, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జలో ఉన్న మా భూమిని మాకు ఇప్పించండని ఆర్ డీ ఓ కు వినతి



బెల్లంపల్లి **(అఖండ భూమి)**

గతంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సపాయి కార్మికులకు, ఎడ్లబండ్ల కార్మికులకు మరియు బోరింగ్ డిపార్ట్మెంట్ ఎలక్ట్రిషన్ కార్మికులకు ఇందిరానగర్,భూద కాలనీ, సర్వేనెంబర్ 170నందు100 మంది కార్మికులకు ఒక్కొక్కరికి గాను రెండు గుంటల చొప్పున భూమిని అపుడున్న అధికారులు ఇవ్వడం జరిగింది.అట్టి భూమిలో 8 మంది కార్మికులు ఇల్లు నిర్మించుకున్నారు,మిగతా కార్మికులు అన్వర్య కారణాలవల్ల ఇల్లు నిర్మించుకోలేక పోయారు. అప్పుడు ఆ భూమిలో ఎవరైతే 8 మంది ఇండ్లు నిర్మించుకున్న కార్మికులు మిగతా కార్మికుల భూమి 5 ఎకరాలను కూడా ఆక్రమించుకున్నారు. అట్టి విషయలో గురువారం రోజు బెల్లంపల్లి ఆర్డీఓ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దానికి ఆర్డీఓ వెంటనే స్పందించి ఎం ఆర్వో కు సిఫార్సు చేశారు. ఎమ్మార్వోకూడా సానుకూలంగా స్పందించి ఈ సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు...

# ఎఫ్సీఐ గోదాం ముందు లారీ ఓనర్లు, డ్రైవర్ల నిరాహారదీక్ష



సూర్యాపేట**(అఖండ భూమి)**

స్థానిక లారీలను కాదని ఇతర రాష్ట్రాల లారీలకు లోడింగ్ కల్పిస్తున్నారని ఆవేదన పత్తి బేళ్ళ రవాణాలో స్థానిక లారీ ఓనర్లకు, డ్రైవర్లకు అవకాశం ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల వాహనాలను ప్రోత్సహించడాన్ని నిరసిస్తూ సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎఫ్సీఐ గోదాం ముందు నిరాహారదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిబేళ్ళ రవాణాకు సంబంధించి ఆదిలాబాద్కు చెందిన పల్లవి ట్రాన్స్పోర్టు టెండర్ సొంతం చేసుకొని స్థానికంగా ఉన్న ట్రాన్స్పోర్టులతో 2024 జూన్ 19న లారీ కిరాయి నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. బేళ్ళతో గుజరాత్కు వెళితే కిలో మీటరుకు రూ 70, తమిళనాడుకు రూ.80, మిగతా ప్రాంతాలకు రూ 100 చొప్పున నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సూర్యాపేటలో సీసీఐ మేనేజర్ ఇటీవల మారడంతో గత నాలుగు నెలలుగా స్థానిక లారీలను కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలకు లోడింగ్ కల్పిస్తూ తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ గుండు సురేష్, సంయుక్త కార్యదర్శి పిన్ని శ్రీనివాస్నాయుడు, మాజీ సెక్రటరీ గుండు నర్సిహ్మ, కన్వీనర్ రాచకొండ రాములు ఉపాధ్యక్షులు ఎలుగురి రాంబాబు బషీర్ వేల్పుల రమేష్ విజయ్ తదితరులు ఉన్నారు

# గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## పిల్లలమర్రి అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం

సూర్యాపేట **(అఖండ భూమి)**

సూర్యాపేట జిల్లా బాలెంల సెక్టార్ 12వ వార్డు పిల్లలమర్రి అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లు సోమగాని రమణ, సుజాత,ఏర్పుల సలోమి ల ఆధ్వర్యంలో బుధవారం



పోషణ వారోత్సవాలను పురస్కరించుకొని పోషకాహార విలువలపై గర్భిణీమహిళాలకు, బాలింతలకు చిన్నారులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ పాల్గొనిమాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంమని,గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు,మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవడం వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవము అవుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు.బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధతో , సమతుల్య ఆహారం ఇస్తూ వారికి అదనంగా ఒక గుడ్డు, 100ఎంఎల్ పాలు, మురుకులు, పప్పు,బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు, ప్రతినెల పిల్లల బరువులు తీయించుకొని వారి గ్రోత్ ను తెలుసుకోవాలని తల్లులకు తెలిపారు. విటమిన్లు మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప, శ్రీదేవి, సూపవైజర్స్ చంద్రిక,జ్యోతి,

# భూముల నిర్ధారణలో.. ఖాస్రాలే కీలకం..

**-సాగుదారుడు.. పట్టాదారుడు తేల్చాలంటే ఖాస్రా తప్పనిసరి**

**-కోర్టు కేసుల్లోనూ ఖాస్రాయే కీలకం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



ప్రభుత్వ భూముల ఆక్రమణలు చోటు చేసుకున్న. భూమి స్వభావం. సాగుదారులు. పట్టాదారులు ఎవరనేది తేల్చాలన్న ఖాస్రా పహాని పరిశీలన తప్పనిసరి. 2014 ముందు కోర్టు కేసులు. కలెక్టర్. ఆర్డీవోల పరిశీలన. తనిఖీకి ఖాస్రా దస్త్రాన్నె నేరుగా తీసుకెళ్లేవారు. కోర్టలకు సమర్పించేందుకు జిరాక్స్ కేంద్రాలకు పట్టుకెళ్లేవారు. ఇలా మధ్యలో అనేక పత్రాలు తప్పిపోయాయి. చాలా ఏళ్ల క్రితం రికార్డులు కావడంతో చిరిగిపోతున్నాయి. రికార్డు గదుల నిర్వహణ సరిగా లేకపోవడంతో చెదలు పడుతున్నాయి. తరచూ వాటిని తిప్పేయాల్సి వస్తుండడంతో కాగితాలు చిరిగిపోతున్నాయి. ప్రధానంగా భూముల ధరలు నింగినంటుతున్న ప్రాంతాల్లో ఖాస్రా పుస్తకంలోని పత్రాలు మాయమయ్యాయి.

భూ ధస్త్రాల ప్రక్షాళన సమయంలో ఖాస్రా పహానీ ల పరిశీలన చేపట్టగ పలు గ్రామాలకు చెందిన పత్రాల ఆచూకీ లేదనే విషయాన్ని అధికారులు గ్రహించారు. ఈ భూమిలో ఎవరు సాగు చేస్తున్నారు. ఎవరు ఉన్నారనేది తొలిసారి 1954-5 5 ఖాస్రా లో నమోదు చేశారు. 1936లో రూపొందించిన సేత్వారి రికార్డ్ ఆధారంగా క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ భూములు. పట్టా భూములు ఎవరివనేది కూడా నమోదయింది. ఈ నేపథ్యంలో ఏదైనా భూమికి సంబంధించిన మూల సమాచారం కావాలంటే ఖాస్రానే కీలకంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఉన్నది ఉన్నట్లు రికార్డులను స్కానింగ్ చేశారు. ఇలా పలు సర్వే నంబర్లకు సంబంధించిన సమాచారం స్కానింగ్ కాలేదు. కొన్నిచోట్ల కావాలనే పత్రాలు తప్పించి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఖాస్రాలను డిజిటలైజ్ చేసి ధరణిలో నిక్షిప్తం చేస్తే భూమి స్వభావం. ప్రభుత్వ భూముల ఆక్రమణలు చోటు చేసుకోవు. ఖాస్రా దీని చోట సర్వే నిర్వహించి గ్రామసభల ద్వారా కొత్త ఖాస్రాకు రూపకల్పన చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# హిందూ యూత్ గణేష్ మండపంలో భారీ అన్నదానం..

**-సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించిన కొప్పెల లౌక్య-అచ్యుత్ రెడ్డి దంపతులు**

**-27 సంవత్సరాల నుండి గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న చరిత్ర**

**-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



ఆర్మూర్ మున్సిపల్ పరిధి లోని ఆరవ వార్డులో హిందూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కొప్పేల లౌక్య అచ్యుత్ రెడ్డి దంపతులు మండపంలో వేద పండితుడు రాజు మంత్రోచ్ఛారణల మధ్య కాలనీవాసుల సమక్షంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించి. పెర్కిట్. కోటర్మూర్ కాలనీవాసులకు స్వామివారి అన్న ప్రసాదాలను అందజేశారు. హిందూ యూత్ క్లబ్ వారు గత 27 సంవత్సరాలుగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో. అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పెర్కిట్. కోటర్మూర్ గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి. హిందూ గణేష్ యూత్ క్లబ్ ప్రతినిధులు. గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు. పలు కుల సంఘాల సభ్యులు. కాలనీలోని గురడి రెడ్డి సంఘం మహిళలు. పురుషులు. ప్రజలు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న ముస్లిం యువకుడు

## దేవుడు అందరికి ఒక్కడే అంటున్న ఎస్.కె గవన్ పాషా....

సూర్యాపేట **(అఖండ భూమి)**



కుల మతాలకు అతీతంగా ఇక ముస్లిం యువకుడు గత నాలుగు సంవత్సరాలనుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం పట్ల పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సూర్యాపేట పట్టణంలోని 28వ వార్డు జే జే నగర్ కు చెందిన ఎస్.కె గవన్ పాషా గత నాలుగు సంవత్సరాలుగా కులమతులకతీతంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాడు. హిందువులే కాదని ముస్లిమ్స్ కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించవచ్చని సాటి చెప్తున్నాడు.తాను నివాసం ఉంటున్న సూర్యపేట జె.జె నగర్ కాలనీలో అతనే వినాయకుని విగ్రహాన్ని తీసుకొచ్చి పలువురుతో కలిసి వినాయక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి ప్రతిరోజు పూజలు నిర్వహించడమే కాకుండా, అన్నదాన కార్యక్రమాలు ఎన్నో రకాల పిండి వంటకాలతో ఎంతో పూజలు ఘనంగా నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా గణేష్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె గవన్ పాషా మాట్లాడుతూ దేవుడు అందరకి ఒకటేనని అందుకే ప్రతి ఒక్కరి మనోభావాలను తాను గౌరవిస్తానని హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా ఉండాలని అందుకే హిందువులు నిర్వహించే పండుగలను కూడా తాను నిర్వహిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా నేను ఈ పండుగ ని చేయడానికి నాకు సహకరించిన నా వార్డ్ ఆడపడుచులకి కమిటీ సభ్యులు ఎం.డి.మోహినోద్దీన్, నక్కపోతు శ్రీనివాస్,లక్మినారాయణ,వీర కుమార్, వీర